ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 15.08.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి స్ఫూర్తితో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.
2. ఖమ్మం జిల్లా , వైరాలో ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడవ , చివరి విడత రుణమాఫీని ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా అంకితం చేశారు.
3. అధునాతన భూ పరిశీలన ఉపగ్రహం EOS-08 ని ఇస్రో రేపు శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తుంది.
4. హైదరాబాద్ లోని పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్ పై ఈ సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదురుగు మరణించారు.

**DAY CM:**

అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ప్రజలపై పెనుభారం మోపడాన్ని తమ ప్రభుత్వం తప్పు పట్టదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని చారిత్రక గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి... రాష్ట్ర అప్పుల పునర్నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే కృషి చేస్తోందన్నారు. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో తాను జరిపిన చర్చలు రాష్ట్రాభివృద్ధికి తక్కువ వడ్డీ రేటుతో ఆర్థిక సహాయం అందించడంపై స్నేహపూర్వకంగానే సాగాయని చెప్పారు. రైతు భరోసా పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం విధివిధానాలు , మార్గదర్శకాలను సిద్ధం చేస్తోందని , ఈ పథకం కింద రైతు కూలీలకు కూడా 1 2 వేల రూపాయల సహాయం అందజేయనున్నట్లు ప్రకటించారు.

ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం , పేదలకు 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం, 500 రూపాయ లకే వంటగ్యాస్ సిలిండర్ , పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం, వ్యవసాయ రుణమాఫీ వంటి వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని పునరుద్ఘాటించారు.

MSL

**CM WAIVER:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఖమ్మం జిల్లా, వైరాలో జరిగిన బహిరంగ సభలో మూడవది, చివరి విడత రుణమాఫీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి... ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని మూడు విడతల్లో పూర్తి చేశామన్నారు. ఆగస్టు 15వ తేదీలోగా రుణమాఫీ చేయకుంటే పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరిన వారు తమ సవాల్ ను వెనక్కి తీసుకోవాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

**బైట్ .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఈరోజు చరిత్రలో చిరస్మరణీయమైన రోజని, ఇచ్చిన హామీని నెరవేర్చేందుకే మూడో విడతగా లక్షన్నర నుంచి 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభృతులు పాల్గొన్నారు.

**PTC, KMM**

**SEETARAMA:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , ములకలపల్లి మండలం , పూసుగూడెం గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పైలాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. రెండో పంప్‌హౌస్ మోటారును స్విచ్ ఆన్ చేసి , గోదావరి జలాలను కాల్వలోకి విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నప్పటికి సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి

చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం - కమీషన్లు వచ్చే పనులపైనే దృష్టి సారించి పదేళ్లుగా ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను నాలుగు భాగాలుగా విభజించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తోం దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు - ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు గోదావరి జలాలను విడుదల చేయడం ద్వారా , కమాండ్ ఏరియాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

**PTC, BKGM**

**DAY AP:**

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ , విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ చంద్రబాబు నాయుడు ... పేదరికాన్ని పూర్తిగా రూపుమాపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ప్రజల సహకారంతో పేదరికాన్ని సులువుగా తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. విభజన సమస్యలపై త్వరలో తెలంగాణ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తుందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను ముఖ్యమంత్రి ఈరోజు పునఃప్రారంభించారు.

**DESK**

**ISRO:**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) రేపు శ్రీహరికోట నుంచి అధునాతన భూ పరిశీలన ఉపగ్రహం EOS-08ని ప్రయోగిస్తుంది. మైక్రోశాట్/IMS-1 వాహక నౌక EOIR, GNSS-R, SiC UV అనే మూడు పే లోడ్ లను కలిగి ఉంటుంది.

ఉపగ్రహ ప్రయోగానికి 6 గంటల ముందు కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుంది. ఈ కౌంట్ డౌన్ రేపు తెల్లవారు జామున సుమారు 3 గంటలకు ప్రారంభమవుతుందని భావిస్తున్నారు.

**DESK**

**PM:**

వికసిత్ భారత్ 2047 ని సాకారం చేసేందుకు తమ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని, సంస్కరణలను ప్రారంభించాలని సంకల్పించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తన మొదటి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో మోదీ - ఉమ్మడి పౌర స్మృతి, ఒక దేశం – ఒక ఎన్నిక వంటి ప్రతిపాదనల అమలుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు . మహిళలపై జరిగే తీవ్రమైన నేరాల కేసుల్లో రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మోదీ కోరారు.

**NSD**

**DAY-KNR:**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రైతులను దేశానికే ఆదర్శవంతంగా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రణాళికలు రూపొందిస్తోందని, రైతు భరోసా , రైతు రుణమాఫీ పథకం , వ్యవసాయ కమిషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని శ్రీధర్‌బాబు తెలిపారు. అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

**PTC, KNR**

**DAY- MEDAK:**

మెదక్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లాలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు - జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

**PTC, MDK**

**DAY –S PT:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**PTC, SRPT**

**POLICE:**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 73 మంది పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సేవా పతకాలను అందజేశారు.

**PTC, ADB**

**DAY-ASFB:**

కొమరం భీం స్ఫూర్తితో - జల్, జంగల్, జమీన్ నినాదంతో రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**PTC, KASF**

**DAY-PDP:**

పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అత్యుత్తమ పనితీరు కనబరిచిన 140 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

**PTC, PP**

**PRASARBHARATI – DAY:**

ఈరోజు న్యూఢిల్లీలోని దూరదర్శన్ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసార భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ మౌషుమి చక్రవర్తి కూడా న్యూఢిల్లీలోని ఆకాశవాణి ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. హైదరాబాద్‌లో ఆకాశవాణి కేంద్రం డిప్యూటి డైరెక్టర్ జనరల్ - ఇంజినీరింగ్ - హరి సింగ్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు.

**NSD/MSL**

**ACCIDENT:**

హైదరాబాద్ లోని పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్ వద్ద ఈరోజు జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఐదురుగు వ్యక్తులు మరణించారు. మరి కొందరు గాయపడ్డారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం – ఒక కారును ఢీకొన్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇంకా అందవలసి ఉంది.

DESK

**DOCTORS:**

హైదరాబాద్‌లోని నిజాం వైద్య విజ్ఞాన సంస్థ నిమ్స్ వైద్యులు ఈరోజు ఆరోగ్య సంరక్షణ కార్మికులకు – కేంద్ర రక్షణా చట్టం CPAని వర్ధింప జేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ హాస్పిటల్‌లో హత్యాచారానికి గురైన మహిళా డాక్టర్‌కు సంఘీభావంగా నిమ్స్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్లు అనేక మంది నిరసన ప్రదర్శన నిర్వహించారు.

**DESK**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 15TH August , 2024**
**SDP: HR**
**PAGE NO: 01**

**VICE PRESIDENT:** The Vice-President, Jagdeep Dhankhar will visit Hyderabad tomorrow. The Vice-President is scheduled to visit Kanha Shanti Vanam. On August 17, Dhankhar will visit Akshara Vidyalaya Campus and Skill Development Centre, the Swarna Bharat Trust and the Muppavarapu Foundation at Nellore, Andhra Pradesh.(DESK) 5

**SEETARAMA:** In Bhadradri Kothagudem district, Chief Minister Revanth Reddy unveiled the pylon and dedicated the Sitarama Lift Irrigation Project at Pusugudem village of Mulakalapalli Mandal, He switched on the motor of the second pump house and released the waters of the Godavari River into canal. Speaking to the media afterward, he assured that despite financial pressures, the Sitarama Project would be completed swiftly. He criticized the previous government for delaying the projects for ten years by focusing only on works that yielded commissions. He mentioned that as soon as their government took office, they divided the pending projects into four parts and are completing them on a war footing. On this occasion, Ministers Uttam Kumar Reddy, Ponguleti Srinivas Reddy, and Thummala Nageswara Rao stated that they are working to ensure that every acre in the command area receives irrigation water by releasing Godavari waters in both the combined Khammam district and Mahabubabad district.(PTC/BKGM) 13

**SALT & SUGAR:** All Indian salt and sugar brands, whether big or small, packaged or unpackaged, contain microplastics, according to a study. The study, titled “Microplastics in Salt and Sugar” and conducted by the environmental research organisation Toxics Link, tested 10 types of salt — including table salt, rock salt, sea salt and local raw salt — and five types of sugar purchased from both online and local markets. The study revealed the presence of microplastics in all salt and sugar samples, in various forms, including fibre, pellets, films and fragments. The size of these microplastics ranged from 0.1 mm to 5 mm. Microplastics are a growing global concern because they can harm both health and the environment. These tiny plastic particles can enter the human body through food, water and air.(DESK) 10

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 15TH August , 2024**
**SDP: HR**
**PAGE NO: 02**

**DAY-CM:** Telangana Chief Minister A Revanth Reddy today said his government would not make the mistake of borrowing funds with higher interest rates and impose a heavy burden on people. In his Independence Day address after hoisting the National Flag at the historic Golconda Fort in Hyderabad, the CM said the government is already making efforts to restructure the state debts. He said that his talks with the World bank representatives in his recent US visit, were cordial over extending financial assistance with low interest rate for state development. Stating that the Government was preparing modalities and guidelines to implement the Rythu Bharosa scheme in a transparent manner, he announced that Rs.12,000 assistance would also be extended to farm labourers under the scheme. Reddy also highlighted the fulfilment of the ruling Congress' promises, including free travel for women in state-run buses, Rs 10 lakh Arogya Sri health scheme for poor, providing cooking gas cylinder for Rs 500, free power up to 200 units to the poor, Indiramma housing scheme and farm loan waiver.(MSL) 14

**PRASAR BHARATI-DAY:** Prasar Bharati Chairman Navneet Kumar Sehgal today hoisted the national flag on the occassion of Independence Day at Doordarshan Bhawan in New Delhi today. Director General of Akashvani Maushumi Chakravarty also hoisted the national flag at Akashvani premises in New Delhi. In Hyderabad, Akashvani kendra Head Hari Sing (DDG- ENGG) hoisted the flag in it's premises. (NSD/MSL) 5

**ISRO:** The Indian Space Research Organisation (ISRO) will launch latest earth observation satellite, EOS-08 tomorrow from Sriharikota. Built on the Microsat/IMS-1 bus, EOS-08 carries three payloads: Electro Optical Infrared Payload (EOIR), Global Navigation Satellite System-Reflectometry payload (GNSS-R), and SiC UV Dosimeter.(DESK) 5

**DOCTORS:** Doctors at Hyderabad's Nizam Institute of Medical Sciences (NIMS) today demanded the Central Protection Act(CPA) for health care workers. A large number of resident doctors at the NIMS hospital held a march in solidarity with the female doctor who was raped and murdered at the government-run RG Kar Medical Hospital in Kolkata, West Bengal on August 9.The resident doctors participated in a 'Rasta Roko' protest just outside the hospital premises.(DESK) 6



**DAY-KNR:** State IT Industries Minister Sridhar Babu was the chief guest at the Independence Day celebrations held at the Police Parade Ground in Karimnagar district headquarters. Sreedhar Babu said that the state government is formulating

new plans to make telangana farmers a role model for the country and has initiated efforts towards the implementation of rythu bharosa, farmers' loan waiver scheme and setting up of agriculture commission. Subsequently, various programmes organized by the police department were impressive.(PTC/KMN) 7

**DAY-MEDAK:** In Medak, State Government Advisor Keshava Rao hoisted the national flag and District Collector Rahul Raj presented certificates of appreciation to employees who provided outstanding services in the district. On this occasion, chariots of various initiatives were showcased, including cleanliness and greenery drives, free bus services for women, the Gruha Jyoti scheme, Mahalakshmi scheme, Amma Model School, Van Mahotsav, Rajiv Aarogyasri. Students performed cultural programs, and the fire department personnel conducted demonstrations.(PTC/MDK) 7

**POLICE:** On the occasion of Independence Day, 73 police officers of Adilabad district were awarded Seva Medals on behalf of the state government by District SP Ghouse Alam. (PTC/ADB) 2

**DAY-SPT:** Irrigation Minister Uttam Kumar Reddy unfurled the national flag at the Police Parade Ground in Suryapet district headquarters. District Collector Tejas Nandalal Pawar unfurled the national flag at a ceremony held at the premises of district integrated offices. A Tiranga rally was held in Suryapet town under the leadership of Perini dancer Rajkumar.(PTC/SRPT) 5

**DAY-ASFB:** Legislative Council Deputy Chairman Banda Prakash said that with the inspiration of Komaram Bheem, government is working for development of the state with the slogan of jal jangal and Zameen. Banda Prakash Unfulled The National Flag at Asifabad District Headquarters. Mlas Kovalakshmi, Harish Babu and District Officials participated in the program. (PTC/KASF) 5

**DAY-PDP:** State Women Commission Chairperson Nerella Sarada unfurled the national flag at the integrated district collectorate premises in Peddapalli. Shehanded over certificates of appreciation to 140 employees for their outstanding performance.(PTC/PP) 3



**PRIME MINISTER:** Prime Minister Narendra Modi today said that his government was resolved to take tough decisions and initiate reforms to make Viksit Bharat 2047 a reality. In his first Independence day address to the nation after forming government for third successive term, Prime Minister pushed for implementation of proposals like a Uniform Civil Court and One Nation – One

Poll. Warned against heinous crimes against women he asked, State governments to take tough action against the culprits in rape cases. NSD 7

**ADD ISRO:** The countdown for the launch will begin about 6 hours before the launch. It is expected to commence at around 3 am in the early morning of tomorrow. DESK 2

**DAY AP:** Andhra Pradesh Chief Minister Chandrababu Naidu hoisted National flag at Indira Gandhi Muncipal Stadium Vijayawada on the occasion of 78th Independence Day. Addressing the programme Chandrababu Naidu made it clear that the State government is very keen on achieving zero poverty and felt that poverty could easily be reduced with the cooperation of the people. He said that State government will soon discuss the bifurcation issues with the Telangana Government. The Chief Minister today restarted Anna Canteens in the State on the occasion of Independence Day. DESK 6

**WEATHER:** Heavy rains will likely to occur in Hyderbad city this evening . The MET office also said that Rajendarnagar, Golkonda, Toliwchoki , Karwan , Mehadipatnam, Chariminar, Aramghar and Attapur areas may experience heavy rains. Meanwhile, several districts in the State are also experiencing moderate to heavy rains since in the morning. According to MET office rains will continue in Telangana for three more days. DESK 6

-



**CM- WAIVER:**Chief Minister Revanth Reddy today launched the third and final tranche of loan waiver at a public meeting in Khammam district's Vaira. He said the loan waiver of Rs 2 lakh to farmers has been completed in three instalments as promised to the people. He demanded that those who challenged him to resign if the loan was waived off by August 15 should retain it. Deputy Chief Minister Bhatti Vikramarka said that today is the most memorable day in history and it is heartening to note that the third instalment of loan waiver of Rs 1.5 lakh to Rs 2 lakh has been launched to fulfil the promise made. Ministers Ponguleti Srinivas Reddy, Tummala Nageswara Rao, Uttama Kumar Reddy, Komatireddy Venkatreddy and others participated in the programme.(PTC)

**HEADLINES**

1. 78th Independence day was celebrated across Telangana with patriotic spirit.

2. Chief Minister Revanth Reddy today launched the third and final tranche of loan waiver at a public meeting in Khammam district's Vaira. Chief Minister also dedicated Seetharama Lift irrigation project in Bhadradri Kothagudem district.

3. ISRO will launch latest Earth Observation Satellite, EOS 08 tomorrow from Sriharikota.

4. Moderate to Heavy rains will occur in Telangana during next three days.

**ORDER**

DAY CM — CM WAIVER – SEETHARAMA - DAY AP – ISRO – VICE PRESIDENT - AT HOME -

**BREAK**

PRIME MINISTER – DAY KNR – DAY MEDAK – DAY SPT – DAY POLICE – DAY ASFB – DAY PDP – PRASARA BHARATI – DOCTORS – SALT & SUGAR – OTHER ITEMS IF ANY….

**AT HOME:** Governor Jisnu Dev Varma is hosting at Home in Raj Bhavan this evening. Several dignitaries are attending . DESK



**ACCIDENT:** Five people were killed in an accident at Pedda Golkonda Outer Ring Road when their vehicle was hit by another car. Few others were injured and were shifted to hospital and awaiting for more details. DESK